క్లుప్తంగా

షాదీఖానాకు రూ.2 కోట్ల నిధులు డిపాజిట్

● ఎమ్మెల్యే కేపీ వెల్లడి



మార్కాపురం: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో షాదీఖానా నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయల నిధులను డిపాజిట్ చేసిందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. పట్టణంలోని కంభం సెంటరులో షాదీఖానా నిర్మాణ దశలో ఉంది. ఈ నేపథ్యంలో నిధులు మంజూరు కావడంతో త్వరితగతిన షాదీఖానా నిర్మాణం పూర్తి కానుందని, ముస్లింల కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



జంకెను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

మార్కాపురం: మార్కాపురంలోని వివిధ పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాయిబాలాజీ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వాసవీ విద్యానికేతన్‌లో మున్సిపల్ చైర్మన్ దంపతులు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాధికా మల్లికార్జున్, కౌన్సిలర్ చాటకొండ చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

12 నుంచి క్రికెట్ పోటీలు

పొదిలి: మార్కాపురం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు పొదిలిలో రాజన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చైర్మన్ బీరం రాజమోహన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు క్రికెట్ పోటీలు, 14న రక్తదాన శిబిరం, 15న ముగ్గుల పోటీలను జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రికెట్ విజేతలకు మొదటి బహుమతి రూ.14,999, రెండో బహుమతి రూ.9999, మూడో బహుమతి రూ.4,999 అందిస్తామని తెలిపారు. వివరాలకు 8465959046ను సంప్రదించాలని సూచించారు.

నెరవేరిన ప్రజా సంకల్పం



మార్కాపురంలో కేక్ కట్‌చేస్తున్న చైర్మన్ కృష్ణ, ఇస్మాయిల్, నాయకులు



తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



యర్రగొండపాలెం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దదోర్నాలలో..



కేక్ కట్ చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు



పొదిలిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



గిద్దలూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

● జగనన్న హామీలు నూరు శాతం హామీలు
● ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి ఐదేళ్లు పూర్తి
● ఊరూవాడా వైఎస్సార్ సీపీ శ్రేణుల సంబరాలు

మార్కాపురం: ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేశారని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. పాదయాత్ర చేపట్టి మంగళవారానికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, నగేష్, చంద్ర, సిరాజ్, దొడ్డా భాగ్యలక్ష్మీ, గుంటక వనజాక్షి, హర్షిత, షెక్షావలి, ఉత్తమ్‌కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శులు రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య, అమీరుల్లాఖాన్, ఆసిఫ్‌ఖాన్ కొత్త కృష్ణ, చాటకొండ చంద్ర, చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ కేశవరావు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి, నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు నిండిన సందర్భంగా మంగళవారం నియోజకవర్గం వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. యర్రగొండపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సుదూర పాద యాత్రలో పేద ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట తప్పకుండా నవరత్నాల పథకాన్ని అమలు పరచి అన్ని వర్గాల పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. తొలుత స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా వైఎస్సార్ విగ్రహం వద్దకు వచ్చి వైఎస్సార్ విగ్రహానికి పూలమలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పార్టీ అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, మాజీ ఎంపీపీ మార్తల సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, సుబ్బారెడ్డి, సత్తిరెడ్డి, నాయకులు కందూరి రామయ్య, ఎన్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల మునలారెడ్డి, బి.బాలచెన్నయ్య, యక్కలి రాంబాబు, వెంకటేశ్వర్లు, హనుమా నాయక్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సీహెచ్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, మహిళా నాయకురాలు సరళ, మల్లికార్జున్, కోట సుబ్బారెడ్డి, ప్రసాద్, బాలకోటిరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా పొదిలి మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక విశ్వనాథపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఎస్కే నూర్జహాన్ బేగం, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గుర్రపుశాల శ్రీనివాసులు, యక్కలి శేషగిరిరావు, ఫిరోజ్, మల్లాపురం నరసింహులు, జాకీర్, వినోద్, మస్తాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర నేటికి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందోత్సవాల నడుమ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసుకుని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, సొసైటీ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, ఉప సర్పంచి దూదేకుల రసూల్, మండల నాయకులు రమణయ్య, యక్కంటి మల్లారెడ్డి, పల్లా మల్లికార్జున, సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానంద రెడ్డి, మొగల్ న్యామతుల్లాబేగ్ పాల్గొన్నారు.

తర్లుపాడు: ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. తర్లుపాడు బస్టాండు సెంటరులో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాలులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, మంగళకుంట వైస్ సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్, సొసైటీ చైర్మన్ సత్య నారాయణరెడ్డి, పార్టీ నాయకులు పల్లెపోగు ప్రభాకర్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: పేదల జీవితాలకు అండగా నిలిచిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడదామని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బమ్మ, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు విజయ సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలను సీఎం తీసుకొచ్చారన్నారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచారన్నారు. నగర పంచాయతీ కౌన్సిలర్లు, పట్టణ, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రీ సర్వే సక్రమంగా చేయాలి

● సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

పుల్లలచెరువు: గ్రామాల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న రీ సర్వేను సక్రమంగా చేయాలని సిబ్బందిని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి వీఆర్వోలతో సమావేశమయ్యారు. మండలంలో జరుగుతున్న రీ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో చేపట్టిన గ్రామ రీసర్వేకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రీసర్వే చేస్తున్న గ్రామాల్లో రైతుల పూర్తి వివరాలు సేకరించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా రీ సర్వే చేయాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ వీఆర్వోలు సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్వరలో ఎన్నికలు జరుగనున్నందున వీఆర్వోలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలు ఉంటే తెలియజేయాలన్నారు. తహసీల్దార్ దాసు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

పుల్లలచెరువు: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం-2 ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలన్నారు. సిబ్బంది తప్పనిసరిగా మినిట్ బుక్‌ను మెయింటెన్ చేయాలన్నారు. ఈయన వెంట తహసీల్దార్ దాసు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీలు



ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ పార్వతి



యర్రగొండపాలెం: ర్యాలీ చేస్తున్న అధికారులు, క్రీడాకారులు



ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ రవీంద్ర

బేస్తవారిపేట: మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఈ నెల 10వ తేదీ నుంచి 23 వరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పార్వతి తెలిపారు. స్థానిక సచివాలయం-2 పరిధిలో ర్యాలీ నిర్వహించారు. సచివాలయ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పూర్తి అయ్యాయన్నారు. గెలుపొందిన టీమ్‌లకు బేస్తవారిపేట జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రికెట్ పోటీలు నేకునాంబాద్‌లో నిర్వహిస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం..ఆంధ్ర క్రీడాకారుల ర్యాలీని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే మండల స్థాయి క్రీడా పోటీల సందర్భంగా ర్యాలీ నిర్వహించనట్లు ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్ తెలిపారు. ఎంఈవో పి.ఆంజనేయులు, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు ఈ నెల 6వ తేదీతో ముగిశాయి. ప్రతిభ చాటిన 180 మంది క్రీడాకారులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. క్రికెట్ పోటీలు చినారికట్లలో, మిగిలిన ఆటలు గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి తెలిపారు.

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో సచివాలయ స్థాయి ఆటల పోటీల ముగింపు సందర్భంగా పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలు బుధవారం నుంచి ఎస్‌వీకేపీ కళాశాలలో క్రికెట్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నామని వివరించారు. ర్యాలీలో మున్సిపల్ డీఈ సుభానీ, మేనేజర్ శ్రీనివాసన్, ఆర్‌ఓ రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, మండల పరిషత్, సచివాలయం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సువార్త సభలు

పొదిలి: స్థానిక ఒకటో లైనులోని క్రైస్తవ ప్రార్థన మందిరంలో క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో బుధవారం నుంచి 12వ తేదీ వరకు రక్షణ సువార్త మహాసభలు–2024 నిర్వహిస్తున్నట్లు పి.సాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

పబ్లిక్ లీగల్ నోటీసు

నా క్లయింటు అయిన షేక్ ముబారక్ అల్తాఫ్ అర్ రెహమాన్, S/o ఎస్.ఎమ్. హుస్సేన్, బెంగుళూరు - 560 002 గారి వలన ఇన్‌స్ట్రక్షన్స్ పొంది ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయు పబ్లిక్ లీగల్ నోటీసు ఏమనగా, క్రింది షెడ్యూలు దాఖలా భూమి నా క్లయింటు యొక్క సంపూర్ణ హక్కుభుక్త స్వాధీన అనుభవములో ఉన్నది. సదరు భూమి నా క్లయింటు యొక్క నిర్వివాదమైన భూమి అయి ఉన్నది. సదరు షెడ్యూలు భూమికి నా క్లయింటు టైటిల్ హోల్డరు అయి ఉన్నాడు. నకిలీ పత్రములను సృష్టించి సదరు షెడ్యూలు భూమికి సంబంధించి కొందరు దురాక్రమణదారులు, మోసము చేసే దగాకోరులు కుట్రపూరితమైన వారు ఫోర్జరీ డాక్యుమెంటును సృష్టించి బ్యాంకులలో ఋణాలు పొందుటకు, అమ్ముటకు, లీజుకు ఇచ్చుటకు ప్రయత్నించుచున్నారని నా క్లయింటు దృష్టికి వచ్చినది. సదరు షెడ్యూలు దాఖలా భూమిపై ఇంకెవ్వరికీని ఎటువంటి హక్కులు లేవు. సదరు షెడ్యూలు భూమికి సంబంధించి నా క్లయింటు తప్ప వేరే వారితో ఎటువంటి వ్యవహారములు జరిపినను అవి నా క్లయింటును బద్ధుడిని చేయజాలవు అని గ్రహించేది. సదరు అలాంటి వ్యక్తులపై నా క్లయింటు న్యాయపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకొనునని ఇందుమూలముగా ఖండితముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: ఆంధ్రప్రదేశ్ స్టేట్, ప్రకాశం డిస్ట్రిక్ట్, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్కాపూర్ సబ్ డిస్ట్రిక్ట్, ఇన్ మార్కాపూర్ టౌన్ మునిసిపల్ లిమిట్స్, సర్వే నెం.234/1లో, ప్రస్తుతము సర్వే నెం.234/1బి-2బి, ఎ.10-76 సెంట్లు పైకి ఒక ఎకరా విస్తీర్ణము గల భూమి, సదరు ఒక ఎకరా భూమికి హద్దులు : తూర్పు : వెన్నా చిన్న అబ్బాయిగారి భూమి, దక్షిణం : గుంటక పిచ్చిరెడ్డిగారి భూమి, పడమర : గొలమారి బాలకాశయ్య గారి భూమి, ఉత్తరం : గొలమారి బాలకాశయ్యగారి భూమి.

సదరు హద్దులలో గల ఒక ఎకరా విస్తీర్ణము గల భూమి.

ఇట్లు
షేక్ యూసుఫ్ అలి, B.Com, L.L.B
అడ్వకేటు, 10వవార్డు, ముక్కామసీదు ప్రక్కన
మార్కాపురం. సెల్ : 9440565787

మహనీయులను స్మరించుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



సంతకాల సేకరణ ర్యాలీకి హాజరైన ఎస్సై, తహసీల్దార్

● గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు
● కంభంలో అంబేడ్కర్ డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ

కంభం: రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆనాడే రాజ్యాంగాన్ని రచించారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యాలయం ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయులను కుల సంపదలుగా కాకుండా జాతి సంపదలుగా చూడాలని చెప్పారు. గ్రామాల్లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో వారిని స్మరించుకునే వీలవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ జిల్లాకు అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేసిందని, గురుకుల పాఠశాలల పేర్లను అంబేడ్కర్ గురుకులాలుగా మార్చడంతో పాటు విజయవాడలో 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతి వనాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా వైద్యవిధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ బీవీ రంగారావు మాట్లాడుతూ ఏటా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ పేరుమీద డైరీలు, క్యాలెండర్‌లు ముద్రించి అందిస్తున్న కాటమాల చెన్నకేశవరావును అభినందించారు. షెడ్యూల్డు కులాల పరిరక్షణ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఆర్.నాగేశ్వరరావు, తెలంగాణ అధ్యక్షుడు సుదర్శన్‌బాబు, పట్టణ సీఐ రాజేష్‌కుమార్, బేస్తవారిపేట ఎస్‌ఐ నరసింహారావు, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, రిటైర్డ్ సీటీఓ మీనిగ ప్రసాద్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో కార్యదర్శి బాలునాయక్ అధ్యక్షతన జన్‌భాగీధర్ కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 125 అడుగుల కాస్య విగ్రహాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం ఎంతో సంతోకరమైన విషయమన్నారు. ప్రజలంతా ఆయనకు రుణపడిఉంటారన్నారు. సర్పంచ్ ఓబులేసు పాల్గొన్నారు.


బేస్తవారిపేట: స్థానిక సచివాలయం పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ విగ్రహం సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎస్సై బి. నరసింహారావు, తహసీల్దార్ డీవీబీ వరకుమార్, అంబేడ్కర్ ఆశయ సాధన రాష్ట్ర నాయకుడు జి.చిన్న సుబ్బయ్యలు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. విజయవాడలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయం విగ్రహ ఆవిష్కరణ సీఎం చేతుల మీదుగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్ పాల్గొన్నారు.



మార్కాపురం : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ హర్షిత, సిబ్బంది

మార్కాపురం రూరల్: ఈ నెల 19న విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించనున్నారని, కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, బడుగుబలహీలన వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షిత కోరారు. 10వ సచివాలయంలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 12వ వార్డు కౌన్సిలర్ షేక్ షెక్షావలి ఫాతిమా డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఉస్మాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. 34, 35 వార్డు సచివాలయాల్లో మున్సిపల్ కోఆప్షన్ మెంబరు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ఆదిమూలపు రోజ్‌లిడియా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. 16వ సచివాలయంలోనూ అంబేడ్కర్ చిత్రపటానికి అంజలి ఘటించారు.

సమస్యల సరిష్కారానికి చర్యలు



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలలిస్తున్న జేసీ

కొనకనమిట్ల: రెవెన్యూ సమస్యలతోపాటు 'స్పందన'లో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. భూముల రీ సర్వే వివరాలను తహసీల్దార్ షాజిదాను అడిగి తెలుసుకున్నారు. అన్నీ గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్లు తహసీల్దార్ వివరించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

దర్శి: శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాలతో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.అన్నపూర్ణ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో అధికారులు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు చెప్పారు. అన్నపూర్ణ మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పురుగులు, తెగుళ్లు తగ్గటమే కాకుండా నాణ్యమైన ఉత్పత్తి, దిగుబడి అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రవేత్త ధనుంజయరావు మాట్లాడుతూ జమ కాపు రావడానికి, మిరపలో తామర పురుగులు, నల్లి నివారణకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. శాస్త్రవేత్త జి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ బంగారు తీగ కలుపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. వ్యవసాయాధికారి బాలకృష్ణ నాయక్, డివిజన్ పరిధిలోని ఏఓలు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి మండల బీజేపీ అధ్యక్షుడు పోతురాజు వెంకటరామయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, సూపరింటెండెంట్ దావూద్ పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామికి ధనుర్మాస పూజలు

మార్కాపురం టౌన్: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని భూదేవి, శ్రీదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో తిరుప్పావై 24వ పాశురం సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మంగళ నీరాజనాలు అర్పించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అధ్యయనోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఒంగోలు మెయిన్-II బ్రాంచ్
నెల్లూరు బస్టాండు ఎదురుగా, జి.ఎస్.టి. రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్: 9491304364

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం"గా సూచించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ ముచ్చు వెంకట రమణయ్య, తండ్రి: సింగయ్య, 7-2-119, ఈస్ట్ యాదవ పాలెం, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523105 మరియు హామీదారు: శ్రీ ముచ్చు శ్రీనివాసులు, తండ్రి: సింగయ్య,** గోపాల నగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523105 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.5,06,090.98/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల తొంభై రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు)** + ఖర్చులను కలిపి మొత్తంను సదరు నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **04.09.2023** న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సదరు రూల్ 8&9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **06-01-2024** న స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత & హామీదారులకు, ప్రజానీకానికి తెలియచేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత & హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ.5,06,090.98/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల తొంభై రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్, కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు టౌన్, సర్వే నెం.761, వార్డు నెం.7, బ్లాక్ నెం.2, గోపాల్‌నగర్. 1298 చ।।అ।।లు లేదా 18 గాడీస్ 2 చ।।అ।।లు లేదా 144.2/9 చ।।గ।।లు స్థలం లేదా 120.588 చ।।మీ।।ల స్థలంలో డోర్ నెం. 7-2-117, అసెస్‌మెంట్ నెం. 1033010629 గల ఆర్‌సిసి బిల్డింగ్ -536 చ।।అ।।, బాత్‌రూమ్ – 50 చ।।అ।।లు. హద్దులు: తూర్పు: కాకు కొండయ్య స్థలానికి ఆనుకుని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ – ఈ వైపుగా 21'6", దక్షిణం: ముచ్చు శ్రీనివాసులు యొక్క ఇల్లు మరియు స్థలం – ఈ వైపుగా 59', పడమర: 9' వెడల్పు బజారుకు ఆనుకొని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ – ఈ వైపుగా 21' 9", ఉత్తరం: సెల్లర్స్ యొక్క మిగతా ఇల్లు మరియు స్థలంను ఆనుకొని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ– ఈ వైపుగా 59'.

తేది: 06.01.2024, ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

OFFICE OF RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Saibaba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam - 530 020

FORM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.46 of 2020 in OA No.200 of 2018
Union Bank of India (e-Andhra Bank), Kandukur Branch, Prakasam District
Versus
M/s. N.H.Motors Pvt. Ltd. & others
To
(CD 1) M/s. N.H.Motors Pvt. Ltd., rep by its Managing Director Sri Kandra Hari Babu, D.No.276-11, Dr.Sadnanda Rao Complex, Beside Vignan Bharathi College, Chirala
(CD 2) M/s. N.H.Motors Pvt. Ltd., rep by its Managing Director Sri Kandra Hari Babu, O.V.Road, Kandukur
(CD 3) Sri Kandra Hari Babu, S/o K.Narasaiah, D.No.10-2-72, Chuttugunta, Anandapuram, Kandukur
(CD 4) Sri Kandra Narasaiah, S/o K Kondaiah, D.No.10-2-72, Chuttugunta, Anandapuram, Kandukur

Whereas in execution of Recovery Certificate dated 19.10.2020 in O.A.No.200 of 2018 for Rs.3,96,40,000/- in OCC along with future interest @ 12.55 p.a. with monthly rest and Rs.76,83,000/- in Term Loan Account along with future interest @ 12.05% p.a. with monthly rests in totaling of Rs.4,73,23,000/- from 06.02.2018 to realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims of liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-B

1. Registered Sale Deed No.1800/2005 dated 27.05.2005
A Vacant site in an extent of 2797 square feet or 310 7/9 square yards or 261.06 square meters on the northern side out of a total extent of Ac 01.74 cts covered by Survey No.600/2-B in the village of Kandukur, Kandukur Municipality, Prakasam District and bounded as follows: **East:** Land sold by the Vendors earlier - 97'6", **South:** Land shown in Item No.2-9", **West:** Cannel existing in Vendors site-86", **North:** OV Road-5'9". Total being 678 square feet or 75 3/9 square yards of Vacant land. **Item No.2: East:** Some site purchased by kandra Lakshmibaymamma from Gattammaneni Subba Rao and land belongs to S.Lakshmi and R.Parvathi-79'3". **South:** Cannel-21'9", **West:** Cannel existing in Vendors site-81'6", **North:** Some part land sold to Vendee shown in Item No.1-31'. Total being 2119 square feet or 235 4/9 square yards of Vacant land.

2.Registered Sale Deed No.365/2005 dated 16.02.2005
Land in an extent of 2855 sq.feet or 317 2/9 sq.yards or 266.46 sq.meters out of full extent of Ac 1.74 cts out of which an extent of Ac 0.57 3/4 cts laid into plots and the remainder in an extent of 283 3/9 square yards given to Donee, covered by Survey No.600/2-B situated in Kandukur Village and Municipality, Kandukur, Prakasam District and **bounded by: East:** Land belongs to S Lakshmi and R Parvathi-57', **South:** Land belongs to S Lakhsmi and R Parvathi-22', **West:** Land belongs to Kandra Haribabu-71'6", **North:** OV Road -9"

3.Registered Sale Deed No.230/2005 dated 30.01.2005
A vacant site in an extent of 1080 square feet or 120 square yards or 100.8 square meters covered by Survey No.600/2-B in the village of Kandukur, Kandukur Municipality, Prakasam District and bounded as follows: **East:** Land belongs to Kandra Lakshmibayamma-99', **South:** Land belongs to Vendors-22', **West:** Land belongs to Vendors-97'6", **North:** No Boundary.

4.Registered Sale Deed No.289/2005 dated 08.02.2005
Land in an extent of 2550 sq.feet or 283 3/9 sq.yards or 237.99 sq.meters out of full extent of Ac 1.74 cts out of which an extent of Ac 0.57 3/4 cts laid into plots and the remainder in an extent of 283 3/9 square yards given to Donee, covered by Survey No.600/2-B situated in Kandukur Village and Municipality, Kandukur, Prakasam District and **bounded by: East:** Land belongs to S Lakshmi and R Parvathi, **South:** Land belongs to S Lakhsmi and R Parvathi, **West:** Land belongs to K Haribabu, **North:** OV Road.

5.Registered Sale Deed No.1261/2013 dated 15.04.2013
A vacant site in an extent of Ac.1.62 cts or 7851 square yards covered by Survey No.326, 326/1 and 382 in the village of Kanumalla Village, Singarayakonda Mandal, Ongole, Prakasam District and bounded as follows: **East:** Land belongs to Vendors left for 25 feet road to NH-5 side, **South:** Land belongs to Pigili Malakondaiah and others, **West:** Land belongs to Rai Kondaiah and others, **North:** Land sold to Kandra Haribabu today.

6.Registered Sale Deed No.960/2003 dated 12.05.2003
Land with building bearing Door No.10-2-73(1) covered by Assessment No.9422 and SC No.HSC No/5293 and 5297 situated in 10th Ward, Kotareddy Nagar in 2nd Block, Kandukur Town and Municipality, Prakasam District and bounded as follows: **East:** Compound wall existing at the Municipality road boundary-60'6", **South:** Compound wall of Yellamanda, son of Divihi Mallayya-71' **West:** Land belongs to Marella Ramu - 52", **North:** Compound wall at the schedule property bounding Municipality Road-10'8"

(Given Under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 21st November, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer - II
Debts Recovery Tribunal, Visakhapatnam